గోల్కొండ పత్రిక

Estd. 1926 (02027) సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి సంచిక 128 | హైదరాబాదు గురువారం 19-5-1966 | 4 పేజీలు 7 పైసలు

రాజ్యసభ సమావేశం నేటికి పొడిగింపు

న్యూఢిల్లీ, మే 18

నేడు జాయిదా పడవలసిన రాజ్యసభ బడ్జెట్ సమావేశము రేపు ఒక్కరోజుకు పొడిగించబడినది. ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ బిల్లును ఆమోదింపచేయుటకయి ఈ సమావేశాన్ని రేపటికి పొడిగించవలసినదిగా పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథరావు కోర్కెను పురస్కరించుకొని చైర్మన్ డా॥ జాకీర్ హుసేన్ ఈ పద్ధతిన చేశారు. ఈ బిల్లును ఆమోదించేయుటకే నేడు లోకసభ ప్రత్యేకంగా సమావేశమయింది.

తుది వేలం

ఏటి సివిల్ కోర్టు, పోలీస్ కమీషనర్ ఆఫీసుల ఎదుట, పేమెంట్ రోడ్ చౌరస్తాపైన గల 8 ఎకాక్కా మళ్లీలు నెంబర్లు 22-8-551-1, షేఖ్ నజాఫ్ కిరాయ రు. 185/- రిజిస్ట్రేషన్ సమయంలో పై అంతస్తు స్వాధీనం చేయబడినట్టి దానిలో డైనింగ్, లైట్, నల్లాపున్నవి. రు. 250 కిరాయి రావచ్చును. ప్రస్తుతం ఈ ఆస్తి లేట్ కమాలుద్దీన్ భార్య ఆతీఫ్ సిన్నిసా ఖాతూన్ వద్ద అమ్మకం నిమిత్తపై వున్నదానిని 22-5-66 ఉ॥ 10-0 గం॥ తుదివేలం వేయబడును.

కమర్ అండ్ కంపెనీ, ఆక్షనీర్స్

హరిబౌలి, 28-2-54.

3 యూనివర్సిటీలకు కొత్త వైస్ ఛాన్సలర్ల నియామకం

హింసా చర్యల వలన కలిగే విప్లవం స్థిరంగా ఉండదు

శ్రీ వినోబా అభిప్రాయం

హైదరాబాద్, మే 18

ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బిలియాజిల్లా సర్వోదయ కార్యకర్తల సమావేశంలో శ్రీ వినోబా మాట్లాడుతూ హింసా చర్యల వలన కలిగే విప్లవం స్థిరంగాఉండడం కల్లయని, ప్రతి హింస అవిర్భవించి, హింసవ్రతిహింసల ప్రక్రియ సాగుతూఉంటుందని అందువలనప్రయోజనం శూన్యమని చెప్పారు.

హింసా పూరితమయిన విప్లవం ద్వారా ఒకవర్గం మరోవర్గాన్ని అణచివేసి పైకివస్తుంది. ఆ తరువాత కొంతకాలానికి అణగిపోయిన వర్గం తిరిగి పుంజుకొని పైవర్గాన్ని కూల్చి దోపిడీ చేసి పైకివస్తుందని ఇతరులకి అంటుకుంటూ ఉండదని వినోబా స్పష్టీకరించారు.

శ్రీ వినోబా భావే ఇంకా ఈ విధముగా ప్రవచించారు:

"ఈ ప్రక్రియ ప్రపంచ చరిత్రలో జరుగుతూ కనబడుతుంది. దీనివలన నిజమయిన విప్లవం జరుగదు. కాని విప్లవము జరిగినట్లు అనిపిస్తుంది. అంతర్జాతీయ రంగాలకు పరిస్థితి తలక్రిందులయిపోతుంది. ఈ వాదు ప్రపంచమంతా విప్లవాన్ని కోరుతున్నది. విప్లవంవలన శాంతి అవిర్భవించి వస్తుందని ఆశిస్తుంది. కేవలం హృదయాన్ని ఆకర్షించేదే సరి. అందువలన కొద్దికొద్ది మార్పులు జరిగినంతమాత్రాన ప్రపంచానికి తృప్తి కలగడం లేదు. సమాజ వ్యవస్థలోనే మార్పు రావాలని ఆశించిస్తూంది. సమాజ విప్లవం జరగాలనే ఆశాంత ప్రపంచమందంతట ఈవాదు కనబడుతూంది. అయితే ఈ విప్లవం ఏ శక్తి వలన సాధ్యపడుతున్నదో ప్రశ్న.

సమాజంలో విప్లవం రావాలనే అందుకు మానవ హృదయముపైగల ప్రగాఢమయిన విశ్వాసమే మంచి సాధనం. నేనువిశ్వసిస్తూవేగాని అనుభవించేవి. అనుభవాలు కొన్ని కటువుగాను, కొన్ని తీయగాను ఉంటాయి మనుష్యులహృదయం చాలా ప్రమాదకరమైనదని చాలా మంది కలిగిన అనుభవం. ఇందుకు విరుద్ధమైన అనుభవం కూడా ఒకటి ఉన్నది. రెండు రకాల అనుభవాలు లోకంలోకలగడం సహజమే అందువలన అనుభవాలన్ని పురస్కరించుకొని తద్వారా విప్లవం రావచ్చునని నేను అనుకోను. విశ్వాసాన్ని అడుగా గైకొని విప్లవాన్ని సాధించవచ్చుననే నా అభిప్రాయం.

మానవుని హృదయం మోహజాలంలో చిక్కుకొని వున్నప్పటికీ అతని హృదయంలో శ్రద్ధకూడా వున్నది. దానిని మనం విశ్వసించాలి. అట్టి విశ్వాసమే గనుక లేకపోతే అహింసా ప్రక్రియద్వారా విప్లవం సాధించలేము విశ్వాసమనునది ఒక మహాశక్తి. సూక్ష్మ మానవ శాస్త్రాన్ని పరిశీలించిన వారంతా యీశక్తిని అంగీకరించారు. మన శాస్త్రాచార్యులు బహు సూక్ష్మ నిరీక్షణ జరిపినమీదట మనుష్యుని యందు ధర్మార్థ కామమోక్షముల వెడు బాలుగు ప్రేరణాశక్తులు కలవని నిర్ణయించారు వారి యీ నిర్ణయం సరికాదని. శాసించకూడదు సామాన్యంగా మానవునికి కామ, ప్రేరణ, అర్థ (ధనం) ప్రేరణకలుగుతుంది. వాటితో ధర్మ ప్రేరణకూడా అతనికి కలుగుతుంది. మృత్యువు సమీపించినప్పుడు నేను దర్మకార్యాలేమి చేయలేనను భావంకలిగిన అతడు బాధపడుతాడు. ఎంతచెప్పినా అట్టివాడికి తృప్తికలుగదు అందువల్ల ధర్మ ప్రేరణ కూడా చాలా గొప్పదే ఇంతేగాక మోక్ష ప్రేరణ కూడా మనుష్యునియందు వున్నది ఈ విధంగా పై బాలుగు రకాల ప్రేరణలు మానవునికి కలుగుతాయి.

కరీంనగర్ మండలంలో జరిగిన దొమ్మిలో ఒక వ్యక్తి మృతి

హైదరాబాదు, మే 18

నెల్లూరుజిల్లాలో మే 15న కలవమూల గ్రామంలో నలుగురు వ్యక్తులపై లోయిరెడ్డి అనేవ్యక్తి వాయ్ తాన 20 మంది కత్తులతో, కర్రలతో దాడిచేయగా ఒక వ్యక్తి చనిపోయాడని, చాలా మందికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ప్రసన్న విశ్వేశ్వరదేవాలయం స్థలముపై వత్తివ వివాదంవల్ల లోయిరెడ్డి ఇంకా 20 మంది, కొడ్డుకుకు చిన్న రమణయ్య మరో ముగ్గురిపై దాడిచేసి రమణయ్యను అల్లెంతో పొడిచి చంపారని వినబడుతున్నది. పోలీసులు విస్తృతముగా దర్యాప్తు సాగిస్తున్నారు.

జూన్ 10న శ్రీమతి గాంధి రాయ్‌పూర్ జిల్లా పర్యటన

న్యూఢిల్లీ, మే 18

జూన్ 10వ తేదీన మధ్యప్రదేశ్‌లోని రాయపూర్ జిల్లాలో కాటుకం తీర్చదిన ప్రాంతాలను శ్రీమతి ఇందిరా గాంధి వరకు పర్యటిస్తారు. ఈ సమాచారాన్ని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ అర్జున్ సింగ్ ప్రకటించారు. జూన్ 11 నీరుపడ్డ మరిహిలో అఖిలభారత యువజన కాంగ్రెస్ సదస్సు కు ప్రారంభోత్సవం చేస్తారు.

విద్యా సంవత్సర ప్రారంభంలో జర్గుతుందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మే 18

రాష్ట్రంలోని ఆంధ్ర ఉస్మాని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు కొత్త వైస్ ఛాన్సలర్లు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో నియమింప బడుతారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు సూచించారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి సవరింపబడిన ఈ విశ్వ విద్యాలయాల చట్టాలను అనుసరించి ఈ చట్టాలు అమలులోనికి వచ్చిన తొంబదిరోజుల లోగా వైస్ ఛాన్సలర్లను నియమించాల్సి ఉన్నది ఈచట్టాలు కొన్నాళ్ళ క్రితమే రాష్ట్ర గవర్నర్ ఆమోదాన్ని పొందాయి. ప్రభుత్వం గజెట్ లో ప్రకటించిన తేదీనుండి ఈ చట్టాలు అమలులోనికి రాగలవు.

జవహర్‌లాల్ స్మారకనిధి

మే 27తో అంతకుముందు వారంలో ఆంధ్రప్రదేశ్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధికి విరాళాల వసూలు ఉద్యమం చేయబడుతుందని మే 27వ నెహ్రూ రెండవ వర్ధంతి అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటి వరకు నెహ్రూ స్మారకనిధికి రు 32 లక్షలు వసూలుచేయబడినవి. దేశములోని మిగతా 15 రాష్ట్రములోను ఇంత మొత్తం వసూలు చేయబడలేదు మన రాష్ట్రంలో ఈనిధికి మొత్తంగా 1 88 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించబడినది.

1947, ఆగస్టు 14 కు పూర్వమున్న సరిహద్దుల పునరుద్ధరణ

తమ ఎన్నికల వివాదంగా ఉండగలదని హిందూ మహాసభ ప్రకటన

గ్వాలియర్, మే 18

రానున్న ఎన్నికలలో అన్నిజాతీయ శక్తులతోనూ సహకరించుటకు అఖిలభారత హిందూ మహాసభ నిశ్చయించింది.

ప్రస్తుత ఎన్నికల విధానం వివరీతభరితమే కూడి పదగుటదేశ జాతీయ గుంపాలు స్వార్థపరులు, పెట్టుబడిదారులు, విదేశీ శక్తులు లాభిస్తున్నాయని సభ ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొనబడింది

తమ ఎన్నికల ప్రణాళికకు ఇదే ప్రాతిపదికగా సభవారి అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

అఖండ భారతాన్ని సాధించుట, 1947, ఆగస్టు 14 వ తేదీకి పూర్వమున్న సరిహద్దులవరకూ ప్రభుత్వ అధికారాన్ని విస్తరింపచేయటం మత పరమైన రాజ్యాన్ని ఏర్పరచటంవంటి విషయాలు తమ ఎన్నికల ప్రణాళిక రచనలో ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తాయని చెప్పారు

ఆర్థిక విషయాలమీద సభవారు ఆమోదించిన తీర్మానంలో ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని నిశితంగా విమర్శించారు అని పూర్తిగా తప్పనీ, పైగా అసమర్థులు అనర్హులైన ఉద్యోగులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెసు మార్కు పోలీసులు అనర్హులకూ, గుండాలకూ లాభం చేకూర్చినదని అన్నారు.

ప్రభుత్వ రంగాన్ని, వాణిజ్యం, పరిశ్రమలలో ప్రభుత్వ జోక్యాన్ని విరుద్ధంగా నిరసించారు

కామన్‌వెల్తు మిత్ర సమాఖ్య

లివర్‌పూల్‌లో ప్రధాన కార్యాలయం

లివర్‌పూల్, మే 18

కామన్‌వెల్తు దేశాలలోని ప్రజల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో యేర్పడిన కామన్‌వెల్తు మిత్ర సమాఖ్య ప్రధాన కార్యాలయం లివర్‌పూల్‌లో ఇటీవల జరిగినది అంతర్జాతీయ మిత్ర సంబంధాలను పెంపొందించే లివర్‌పూల్‌లో యీ కార్యాలయం యేర్పాటుకావడం చాలా సమంజసంగా ఉన్నదని ప్రారంభోత్సవ సభలో కామన్‌వెల్తు పరిపాలనాధికారి ఎస్. కెన్నారెడ్డి అధ్యక్షత వహించారు దీనికి ఎం.ఎల్ బు సంస్థాయక్ సమితులు క్లాస్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు హాజరయినారు. కాంగ్రెస్ జనరల్ ఎన్నికల [illegible] గ్రామసంబంధ సర్పంచులు [illegible] శోషి 8 వోట్లు వచ్చాయి.

కాంగ్రెస్ జనరల్ ఎన్నికల ప్రచారానికి రు. 2 లక్షలు

హైదరాబాద్ జిల్లాలో సేకరించడానికి నిర్ణయం

హైదరాబాద్, మే 18

వచ్చే జనరల్ ఎన్నికలకుగాను హైదరాబాదుజిల్లా కాంగ్రెస్ కమిటీ రెండు లక్షల రూపాయలను కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికయి సేకరించ నిర్ణయించింది. ఈ నిధికి రు. 50 రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి విరాళాన్ని ప్రకటించి అప్పటికప్పుడు రు 2500 సేకరించారు హైదరాబాదు జిల్లాలో కాంగ్రెస్ పక్షాల పేర్పించుటకు ప్రత్యేక ఇద్యమాన్ని ప్రారంభించుటకు నిర్ణయించడమైంది. నిన్న జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొనడమైంది ఈ సమావేశానికి ఎస్. కెన్నారెడ్డి అధ్యక్షత వహించారు దీనికి ఎం.ఎల్ బు సంస్థాయక్ సమితులు క్లాస్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు హాజరయినారు. కాంగ్రెస్ జనరల్ ఎన్నికల [illegible] గ్రామసంబంధ సర్పంచులు [illegible]

కరీంనగరు ఎల్లకుమెన్‌గా శ్రీ అబ్దుల్ జబ్బారు

కరీంనగర్, మే 18

శ్రీ అబ్దుల్ జబ్బార్ కరీంనగర్ పురపాలక సంఘ ఎల్డర్ మెన్‌గా ఎన్నికయినారు. ఈ ఎన్నిక మే 10వ తేదీన జరిగింది. వీరికి 9 వోట్లు, ఓడిన [illegible]

లారీ ప్రమాదములో నల్గురి చెంచుల మృతి

నేరాన్ని కప్పిపుచ్చుటకు లారీ యజమాని ప్రయత్నం

హైదరాబాదు, మే 18

లారీ ప్రమాదంలో మరణించినవల్లూరు చెంచులనుతీసుకొచ్చారం పొక్కకుండా ఉండటానికయి అడవిలో లారీ డ్రయివరుమరికొందరు కలసి ఆశవాలను కాలబెట్టిన ఉదంతం తెలియవస్తుంది. ఈ సంఘటన కర్నూలు జిల్లా చిన్నమంతవాల్ గ్రామంలోనిలో 10 వతేదీవజరిగింది,

ఈ లారీలో ప్రయాణించి గాయాలతో బయటపడిన ఆంతన్న విక్కకర్నూలు పోలీస్ స్టేషనుకు ఫిర్యాదు చేశారు.

మే 10వ తేదీ వగలు బాల్లు గంటలకు ఈ లారీ ప్రమాదానికి గురైందట ఈ ప్రమాదంలో 4గురు చెంచులు మరణించారు. ఈ లారీ యజమాని అందులో ప్రయాణంచేస్తున్న మిగతా వారు ఈ ప్రమాదాన్నిచూచి భయభ్రాంతులయి ఈఉదంతాన్నికప్పిపుచ్చ ప్రయత్నించి చనిపోయిన వల్లూరినిఅడవిలోనికి తీసుకొనివెళ్ళి కాలబెట్టారు.

....

శ్రీ సోమసుందరరావు

హైదరాబాదు, మే 18

హైదరాబాద్ టౌన్ ప్లానర్ సోమసుందరరావు టౌన్ ప్లానింగ్ డైరెక్టరుగా ప్రమోటు చేయబడినారు.

రెంటికిచెడ్డ రేవడ- పాకిస్తాన్

న్యూఢిల్లీ, మే 18

భారత-పాకిస్తాన్‌ల మధ్య ఆర్థిక వాణిజ్య సహకారాన్ని నెరపటానికి అమెరికాకేస్తున్న కృషి పాకిస్తాన్‌కు ఇక కారణముగా విషమముగ్రస్థితిని భావించబడుతున్నది.

ఈ విషయమై అమెరికా అధికారులు, ఆర్థిక నిపుణులు ఇటీవల శ్రీ అశోక్ మెహతా అమెరికా సందర్శించినపుడు ప్రస్తావించటం జరిగిందని, ఆదేరకయిలో వాషింగ్టన్‌లోని పాకిస్తాన్ దౌత్య వర్గాలలో కూడా తర్కించటం జరిగిందని, అయితే భారత దేశముతో వాణిజ్య సంబంధాలను కొనసాగించటానికిగాని, ఆర్థిక సహకార సంబంధ బాధ్యతలను ఏర్పరచుకోటానికిగాని పాకిస్తాన్ ఇచ్ఛగించటము లేదని వ్యక్తమయింది.

పైగా కాశ్మీరు, ఇండియా తోనూ తమ వ్యాపార, వాణిజ్య సంబంధాలను పెంపొందించు కోవాలని పాకిస్తాన్ ఉవ్విళ్ళూరుతున్నదని, అట్టి పరిస్థితి గమనించి వీరి కోరికను తీరుస్తే అదేశాలకు పాకిస్తాన్ వ్యాపారంపై మోజు తీరిపోయిందని పాకిస్తాన్‌తో ఆర్థిక వాణిజ్య సంబంధాలను ముందు పెంపొందించుకోవాలని ఆశించటం లేదనీ రూఢిగా తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు ఆలాంటర్గాములిచ్చి, టూత్పేస్టులను సహాయం చేయటానికి ఇండోనేషియా నిరాకరించింది- బియ్యం, నూలుగుడ్డలు ఇకముందు సహాయం చేయదలచలేదని చెయినా, పాకిస్తాన్‌కు దౌత్యశిక్షణ్లు తెలుస్తున్నది- (ఇటీవల పాకిస్తాన్ విదేశాలలో ఎక్కడ చూచినా తెయినా మార్కు నూనుగుడ్డలు, బియ్యం, ఔషధాలు కన్పించుతూ వచ్చాయి) అదిలావుంచి కాశ్మీర్ పాకిస్తాన్ ఆయుధాలను కొంటూనే మొకటదేశ వాగ్దానానికి తెయినా భంగం కలిగించి దని గూడా విశ్వసనీయవర్గాలు తెలుపుతున్నాయి.

(యు.పి. యస్.)

కాటుక నివారణకై రు 200 కోట్లు

అవసరమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మే 18

దేశపు వివిధభాగాలలో నిర్వహించే కాటుకాన్ని శాశ్వత ప్రాతిపదికపై నిర్మూలించుటకు పాల్గవ్రణాళికకాలంలోరు.200కోట్లను ప్రత్యేకించడం తగునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు. కాటుకాశ్రీ గురి అయ్యే ప్రాంతాలకై సమగ్రపథకాన్ని తయారుచేసి అమలు పరచాలని తెలిపారు ఈయేటి మాదిరిగా పనులోట్ల కాటుక పరిస్థితులు ఏర్పడితే తట్టుకొనడం ఇబ్బంది అవుతుందన్నారు.

జాతీయాభివృద్ధికాన్సిల్ వద్ద సమావేశంలో కాము ఈ ప్రతిపాదనను చర్చకు పెట్టగలమని తమ ప్రతిపాదనను మైసూరు మహారాష్ట్ర ముఖ్యమంత్రులు బలపరుస్తారని అశిస్తున్నామని అన్నారు.

....

రాయ్‌పూర్, మే 18

ఆంధ్రప్రదేశ్ నుంచి రాయ్‌పూర్ జిల్లాకు వరి విత్తనపు దాన్యాన్ని తీసుకొని మూడు ప్రత్యేక రైలు బండ్లు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ఈ జిల్లాకు ఒక కిలోమీటర్ల వరి విత్తనాలను సరఫరా చేస్తున్నది-

పోలియో నిర్మూలనకు కోసిగిన్ మాస్కో ప్రయాణం

లండన్, మే 18

అక్కడ రిపబ్లిక్‌లో ఎలిమిరోజులు పరటి చిన తర్వాత సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ నేడు కైరోనుండి మాస్కో వెళ్ళారు. సోవియట్ ప్రధాని ప్రెసిడెంట్ నాసర్, యు-ఎ-ఆర్- ప్రధాన అధికారులు సాగతం తెప్పారు.

రాష్ట్ర కేంద్ర గంధాలయము

హైదరాబాదులో రాష్ట్ర కేంద్ర గంధాలయానికి 1966 ఏప్రిల్ నెలలో 16 48 మంది పాఠకులు వెళ్ళారు. 8 221 పుస్తకాలు జారీచేశారు కాలం విభాగానికి ఇదే నెలలో 8107 మంది పాఠకులు రావడం, 2799 పుస్తకాలను జారీచేయడం జరిగింది ఈనెలలో 2819 మంది పత్రికలకు 2732 పుస్తకాలు జారీచేశారు

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, మే 18

నరంగల్ జిల్లా పర్కాల తాలూకాలోని వేములపల్లి, ఎర్రపేట గ్రామాలలో అయిదు పారిశ్రామిక సర్వీసులకు, 28 వ్యవసాయ సర్వీసులకు, 100 ఇండ్లకు, 40 వీధిదీపాలకు సుమారు రూ 1.48,621 ల వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి పరిపాలనా పరమైన ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి వ్యవహారాల మండలి చీఫ్ ఇంజినీరు ఆమోదించారు.

భారత రక్షణ చట్టం సరిహద్దు ప్రాంతాలకు వర్తింపు

పార్లమెంటులో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

భారత రక్షణ చట్టాన్ని మణిపూరు, త్రిపుర, జమ్మూ-కాశ్మీరులకే వర్తింప చేయుటకు భారత ప్రభుత్వం నిర్ణయించినదని నేడు పార్లమెంటులో హోంమంత్రి శ్రీ నందా తెలిపారు.

అత్యవసర పరిస్థితి కొనసాగుటకు ప్రభుత్వం యొక్క ఈ నిర్ణయం పెద్ద పర్యవసానాలగలదన్నారు- హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ అయి సుఖులాల్ హాథీ పార్లమెంటుకు సభలో ప్రభుత్వపు ఈ నిర్ణయ ప్రకటనను చదివారు లోక సభలో ప్రతిపక్షాల వాయకులు ప్రభుత్వం యొక్క ఈ నిర్ణయం సగం మనసుతో తీసుకున్నదని ప్రస్తుత స్థితిగతులు అత్యవసర పరిస్థితిని కొనసాగించవలసిన అవసరాన్ని సూచించడంలేదని అన్నారు. రాజ్య సభలో హోంమంత్రి యొక్క ప్రకటనపై యెట్టి చిమ్మటలూ రాలేదు.

పైన పేర్కొన్న సరిహద్దు ప్రాంతాలు కాక మిగతా దేశములో భారత రక్షణచట్టం మరియు విధి నిషేధాజ్ఞ ప్రభుత్వమే అధికారాన్ని కలిగి ఉంటుంది కాని రాష్ట్ర ప్రభుత్వాలు ఈచట్టం మరియు విధి నిషేధాజ్ఞలను అమలుపరచడానికి చీఫ్ మంత్రి ప్రభుత్వముచేత ఈ చట్టాన్ని దిగిన్నాడ దేశోద్ధరిచిన నిబంధనలను భారతరక్షణ మరియు దేశరక్షణ అవసరాలకే అమలు పరుస్తుంది- కశ్మీర పరిస్థితులు, గూఢచారులు, కశ్మీర భూభాగం లేక కశ్మీర అశ్రితుల భూభాగము నుండి మన దేశానికి వ్యక్తుల రాకపోకల అదుపు చేయడం కశ్మీరుల అక్రమప్రవేశాల కంట్రోలుకు ఈచట్టం అమలు పరిమితం చేయబడుతుంది.

....

అస్సాం రెవెన్యూ మంత్రి మృతి

షిల్లాంగ్, మే 18

అస్సాం రెవెన్యూమంత్రి సిద్ధిశాఖర్మ నేటి రాత్రి మరణించారు వీరి వయస్సు 77 సంవత్సరాలు.

మైసూర్‌లో అనావృష్టి

న్యూఢిల్లీ, మే 18

అనావృష్టి శాసనంగా మైసూరు రాష్ట్రంలో తీవ్ర పరిస్థితి నెలకొంటున్న ప్రాంతాలకు [illegible] సౌకర్యాలు [illegible] 1966-67 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయలను కేటాయించింది అంతేగాక కూలీలకు పనులు కల్పించే పథకాలలో నిరుద్యోగ నివారణ పథకాల ద్వారా పనులు చూపించేగ్రామాలకు పెట్టిన స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు గూడా కొంతధనాన్ని మంజూరీయటము జరిగింది. ఈ నివారణ కార్యక్రమాన్ని చురుకుగా వేగంగా జరిపించడానికి స్థానిక అవసరాలకు కావలసిన ధనాన్ని మంజూరీనే అధికారము జిల్లాలకు అధికారులకు డిప్యూటీ కమిషనర్లకు ఇవ్వబడింది (యు పి యస్)

కాన్పూరులో పారిశ్రామిక సంశోధనా క్షేత్రం

లక్నో, మే 18

కాన్పూర్‌లో కొత్త పారిశ్రామిక వాడను నెలకొల్పుటకుగాను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ ఐ టి) కాన్పూర్ వారు సమర్పించిన పథకాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిందని తెలుస్తున్నది.

50 లక్షల రూపాయలు వ్యయమయ్యే ఈ పథకానికి ఐ ఐ టి పరిధిలో కల్యాణ్‌పూర్- నగర మధ్య ప్రాంతంలో మారు ఎకరాల భూమి కేటాయించబడుతుంది. మానవులు నెలకొల్పబడే పారిశ్రామిక వాడ ఐ ఐ టి పర్యవేక్షణలో పారిశ్రామిక సంశోధనా క్షేత్రంగా నిర్వహింపబడుతుంది. (యు పి యస్)

మళూచివల్ల అర్గురి మృతి

హైదరాబాదు, మే 18

మరిర తాలూకా ఆలాపురము గ్రామంలో గత వారం మళూచి వ్యాధి వల్ల అర్గురు మరణించారు.

వర్షాభావానికి లోనైన ప్రాంతాలలో పనులు

కేంద్ర ప్రభుత్వ పరిశీలన కమిటీ సూచన

న్యూఢిల్లీ, మే 18

విలయిసంత వరకు మరొక సారి కరువు పరిస్థితులు ఇవుడు కరువుకు లోనయిన ప్రాంతాలలో రాకుండా చూచుటకు తగిన కార్యక్రమాలను వాల్లవ పరిశీలనలో పొందుపరచాలని, ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పరిస్థితుల మీద సర్వేజరిపిన కమిటీ సిఫార్సు చేసింది.

ఈ కమిటీ నల్గొండ, అనంతపురం, కర్నూలు జిల్లాలలో కరువుకు గురైన ప్రాంతాలలో పరటించింది. కాగా దుర్నడపాగరు ప్రాంతాలను కూడా కమిటీ సభ్యులు చూచివచ్చారు.

ఈ కమిటీ నివేదికను బిన్న రాష్ట్ర వ్యవసాయమంత్రి సమర్పించారు

మామూలుగా కరువు పరిస్థితులలో పుట్టే, పని దొరకక్కుటూ మనుషులూ, గానలేక పశువులూ ఇతర ప్రాంతాలకు వలసపోయిన సూచనలు కనుకు కానరాలేదన్నారు. ప్రజలూ, పశువులూ కూడా చిక్కి, శల్యం కాలేదన్నారు. పనులు లేక పోతే ఉన్నవారికి అవసరముగా కూలీలు దొరకలేకపోయి; అట్టిసూచనలు కూడా లేవని కమిటీ రిపోర్టులో పేర్కొనబడి.

అనంతపురం జిల్లా, గుంటూరుజిల్లాలోని కొన్ని ప్రాంతాలూ, విశాఖపట్టణం జిల్లా వర్షాభావానికి గురైనాయి అందువల్ల ఈ ప్రాంతాలకు ప్రాగేదీయ, పశువులకు మేత సప్లయి చేయవలసి వుంటుందని రిపోర్టుసూచించింది

ప్రజలకు పనులు చూపుటకు కూలీరేట్లు పెంచడమూ కార్యక్రమాన్ని త్వరగతిని కొనసాగించటం మొదలగు కమిటీ సూచించింది. అనంతపురములో పనిచేసేవారికి పరిశీలించవలసిన ఉన్నట్లు కూడా రిపోర్టు ప్రకటించింది.

ఈ విధంగా కల్పించే పనులకు వేతనాలు రు 1.50 కంటె మించి ఇవ్వరాదని కూడా కమిటీ సూచించింది.

క్రుంగిపోతున్న సిమ్లా పర్వతాలు

న్యూఢిల్లీ, మే 18

గతకొండు దశాబ్దాలలో సిమ్లా పర్వతాలు కనుమరుగై (అడుగులవరకూ భూమిలోకి) క్రుంగిపోయినట్లు ఇటీవల జరిపిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇందువలన కలవర పడవలసిందే మేమని ఈ పర్వతాల లోపలి భాగము "డొల్లు"గా ఉండటం వలన ఇవి అణగి పోవటము జరుగుతున్నదేగాని భూమిలోకి క్రుంగటము లేదని. భూభౌతిక శాస్త్ర నిపుణులు చెప్పుతున్నారు. (యు పి యస్)

ఆందోళన కొనసాగించుటకు వియత్నాం బౌద్ధుల నిర్ణయం

సైగాన్, మే 18

సైగాన్ సైనిక ముఖాలు వ్యతిరేకముగా జాతీయ ఆందోళన కొనసాగిస్తామని మధ్య ప్రాంత బౌద్ధులు ప్రకటించారు.

పాత్రికేయులకు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.

ముఖ్య విజ్ఞప్తి అమెరికా ఇతరులు ఉద్దేశ్యం తప్పుడింది.

రిపబ్లిక్ స్థాపన, మిలిటరీ ఫాస్టులకు వ్యతిరేకముగా పోరాడుట, కమ్యూనిస్టుల మీద విజయాన్ని సాధించుట, ఇదే తమ ధ్యేయమని వీరు ప్రకటించారు.

సైగాన్ ప్రభుత్వము నియమించిన కొత్త, సైనిక అధికారులతో తాము సహకరించమని వీరు ప్రకటించారు.

సైగాన్‌లోని ప్రధాన దేవాలయములో బౌద్ధులు కొందరు నిరశన వ్రతము కొనసాగిస్తున్నారు ఇలాగే సైగాన్‌లోని బౌద్ధసన్యాసులు కూడా నిరశన వ్రతము చేయుటకు నిశ్చయించినట్లు.

అంధ్రప్రదేశ్ భాషావిధానం

హైదరాబాద్, మే 18

నెలరోజులు కిరము శాసనసభలో పరిగణించి మోదాన్ని పొందిన అధికార భాషా బిల్లుకు ఇంతవరకూ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఆమోదముప్రకటించలేదు ఈ బిల్లు పరిశీలించి తరువాత కొంత కాలానికి ప్రకటించవలసే తేదీ నుంచి రాష్ట్రములో తెలుగు అధికార భాషా స్థానాన్ని కలిగిస్తుంది అలాగే రాష్ట్రములో కొన్ని జిల్లాలలో ఉర్దూ, కన్నడ మరాఠీ, ఒరియా, తమిళాలు ఎక్కువ ప్రాధాన్యము వహించటము వలన, ఆయాజిల్లాలలో ముఖ్యమైన భాషలు ప్రాంతీయ భాషలుగా గుర్తించబడుతాయి.

15 ఏప్రిల్ 1966 ప్రకటితమైన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా తూర్పు కృష్ణ గోదావరి నెల్లూరు గుంటూరు, కృష్ణాజిల్లాలలో తెలుగు పూర్ణముగా గుర్తించబడిన భాషగా అమలులోకి వస్తుంది కడప, ప్రకాశం రాయలసీమ, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలలో తెలుగుతోపాటు ఉర్దూ ప్రాంతీయ భాషగా గుర్తించబడుతుంది. అనంతపూర్, కర్నూల్, మెదక్ ప్రాంతీయ భాషగా ఉర్దూతోపాటు కన్నడాన్ని గుర్తించటము జరుగుతుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో తెలుగుతోపాటు ఒరియా ప్రాంతీయ భాషగా గుర్తించబడుతుంది అదేవిధంగా తమిళం జిల్లాలో మరాఠీ, ఉర్దూతోపాటు ప్రాంతీయ భాషాస్థానాన్ని పొందుతుంది. కేరళ జిల్లాలో తెలుగుతోపాటు తమిళం ప్రాంతీయ భాషగా గుర్తించబడుతుంది.

ఈ విధంగా ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులకు సవరణలు చేయవలసి వస్తుంది. ఈ సవరణలు ప్రకటించి ఇవి ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులకు సవరణలు చేయవలసి వస్తుంది.

(యు. పి. యస్)

పాక్ ఆక్రమిత కాశ్మీరులో విస్తృతంగా గెరిల్లా శిక్షణ

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ వివరణ

న్యూఢిల్లీ, మే 18

కాశ్మీర్‌లో విధ్వంసక చర్యలు కొనసాగించడానికై పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలకు పెద్దపెట్టున గెరిల్లా యుద్ధరీతుల్లో శిక్షణ ఇస్తున్నదని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి జి.ఎం సాదిక్ తెలిపారు

శ్రీనగర్ నుండి నేడు ఇచ్చటికి వచ్చిన జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ పాకిస్తాన్ యొక్క ఈ చర్యలు కాస్త కొంచెం ఇప్పుడుకాక విరద్ధమన్నారు. పాకిస్తాన్ కార్యకలాపాలు గూఢచారి ప్రభుత్వం సోవియటు యూనియన్‌కు తెలుపాలన్నారు.

కాశ్మీర్ లోయలోకి పాకిస్తాన్ తిరిగి పెద్దపెటున తన ఏజెంట్లను పంపుతూ గత ఏడు బారిని మంచుకుండా కాశ్మీరు అధికారులు తగు జాగ్రత్తగా ఉన్నారని సోదాహరణలతో పాకిస్తాన్ కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ కలిగించుటకై పాకిస్తాను చిన్న ఇట్లలో తమ బారిన కాశ్మీర్‌లోకి పంపే ప్రయత్నం చేయవచ్చు శ్రీ సాదిక్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

జాతీయమాన పత్రికల సంతి
వైశాఖ కృష్ణ చతుర్దశి
వ 3-33 తరువాత రా 1-5
ఉద 8-14 మొ: 10-34 వరకు
(శాలివాహనశకము : 29-2-1888)
19-5-1966 గురువారము

గోలకొండ పత్రిక

కాపీ నెం. 35280

19 మే 1966 గురువారం

పాక్ - చైనా సన్నాహాలు

—(o)—

తిరిగి మన దేశపు పొలిమేరలలో యుద్ధ చ్ఛాయలు కదులుతున్న సూచనలు కనపడుతున్నాయి. "తాష్కెంట్ ఒప్పందం" నిజంగానే గాలికి కదులుతున్న కాగితపు ముక్కలా వుంది. పాకిస్తాన్ మళ్ళీ తన నిజస్వరూపాన్ని ప్రదర్శించడానికి తహతహలాడుతున్నది.

భారత ఉత్తర సరిహద్దు ప్రాంతాలకు ఆవల చైనా చేస్తున్న సైనిక సన్నాహాల పట్ల పాకిస్తాన్‌కు చైనా కాగితపుల్ల లిస్తున్న ఆయుధ సంపత్తిపట్ల నిర్ణ లోకనభలో సభ్యులు ఆందోళన లేవనెత్తగా రక్షణ మంత్రి శ్రీ చవ్హాన్ యథావిధంగా నే హామీ ఇచ్చారు వర్షాకాలంలో చైనా మళ్ళీ దాడిచేసే ప్రమాదంలేదని కూడా ఆయన స్పష్టీకరించారు.

కాని పరిణామాలు మాత్రం క్రమంగా పాకిస్తాన్ యుద్ధ సన్నాహాల వైపు, చైనా దురాక్రమణ వైపు ఖరిని సూచిస్తున్నాయి.

కాశ్మీర్‌లో మళ్ళీ పాక్ ఏజంట్ల దుశ్చర్యలు ప్రారంభమైనాయి. వాటికి చిహ్నంగా మొన్న కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి యం సాదిక్ పై హత్యాప్రయత్నం. కాశ్మీర్‌లో పాక్ గూఢచారులే కాకుండా ఇంకా మరెన్నో శక్తులు ఎప్పటికప్పుడు ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించి దేశరక్షణను ప్రమాదంలోకిలాగుతున్నాయి. ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టి తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి మన గూఢచారి శాఖను పటిష్టం చేయవలసిన అవసరమెంతో వుంది. కాని దురదృష్టవశాత్తు ఈ శాఖ ఇంతవరకు తన అసమర్థతను మాత్రమే నిరూపించుకుంది.

గడచిన వాలుగేళ్ళలో దేశం రెండు దురాక్రమణలను ఎదుర్కొని, వున్న భూములను కోల్పోగించుకున్న తర్వాతకూడా మన గూఢచారిశాఖ విపత్కర పరిస్థితులను కనిపెట్టకపోవడం ఆశ్చర్యమే.

పాకిస్తాన్ భారత సైనికుల చేతులలో చావుదెబ్బతిన్న తరువాత చైనా భాయీలను పిలిపించి దెబ్బకు తిరుగుడానికి కారణాలు ఏమిటో అంచనాలు వేయిస్తున్నది. చైనా యుద్ధ నిపుణుల సహాయం పొందుతున్నది. ఎర్ర కమ్యూనిస్టు అధినేతల పోమీను పొందక్రమంగా కోలుకొన్నది మళ్ళీ సరిహద్దు ప్రాంతాలలో అలజడిని ఆరంభించాలని ఉబలాటపడుతున్నది.

ఇప్పుడు చైనా మూడో కాయిలు ప్రయోగం విజయవంతంగానే చైనా అణ్వస్త్ర బలం పాకిస్తాన్‌కు అండగా వున్నా ఆశ్చర్యం లేదు. చైనా భారత్‌పై జాంబులను వేయదని భారత అతివాద కమ్యూనిస్టు నాయకులు విశ్వసించినా ఆ కలలు కూడా కల్లకావడానికి చైనీయులు వెనుదీయరు.

మన అత్తమిత్రులుగా వున్న రష్యా అధినేతలు కూడా చయినాకు అవసరమున్నప్పుడు అన్నివిధాల సహాయం అందించడానికి ముందంజ వేయగలరు.

నిన్న సాయంత్రము బాట్నాండులో రష్యన్ రాయబారినేపాలి ప్రతిభా విలేఖరులతో ముచ్చటిస్తూ ఆ పై అంశాన్ని మరొకసారి జ్ఞప్తికి తెచ్చారు. ఏ దేశమైనా ఎలాంటి ఆయుధంతోనైనా చయినాపైకి దాడిచేస్తే రష్యా ఆప్పుడున్న ఒప్పందం దృష్ట్యా చయినాకు సైనికంగా తోడ్పడక తప్పదని స్పష్టీకరించాడు. రష్యా—చయినాల మనస్పర్థలు కేవలం అంతర్గతలోలు తప్ప, కమ్యూనిస్టు సోదరుల భేదాభిప్రాయాలు తప్ప అసలు శత్రుత్వము కాదని తేలిపోయింది. రష్యన్ నాయకులు మనకు అండగా వుంటామని చెబుతూ వున్నా, పాకిస్తాన్ నాయకులను కూడా పంచి చేసుకోడానికి మరో ప్రక్క ప్రయత్నాలు చేస్తున్నారు.

కాష్మెంటు ఒప్పందంపట్ల భారత్‌కున్న విశ్వాసం చిత్తశుద్ధి పాకిస్తాన్‌కు మొదటి నుండి లేవు ఈ అనుమానాలన్నీ సంఘటనలద్వారా ధృవపడుతున్నా రష్యా, పాకిస్తాన్ నాయకుల్ని ఇంతవరకు ఎన్నడూ మందలించలేదు. రష్యన్ నాయకులు మందలిస్తూనే వున్నారని మన నాయకులు అనుకోవడం తప్ప యథార్థంగా ఆ పని జరగలేదు.

మన దేశం తన సరిహద్దులు పొడుగునా మన సాయుధ దళాలతో సర్వసిద్ధంగా అప్రమత్తంగా వుటూ అవసరమైన జాగ్రత్తా చర్యలను తీసుకోవడం తప్ప మరో మార్గం లేదు.

ఆలీన విధానాన్ని ఆచరిస్తున్న మనం అన్ని దేశాలతో సఖ్యతను సాధించాలని ప్రయత్నించినా అవసరమైనప్పుడు ఏ ఒక్క దేశం సహాయపడకుండా చివరకి సాను భూతి కూడా చూపని స్థితివస్తే అంతకంటే విషాదకరస్థితి వుండదు.

అందువల్ల సైనిక రీత్యా, ఆయుధ శక్తిరీత్యా కూడా మనం స్వయం సమృద్ధతను సాధించవలసిన ఆగత్యం వుంది.

పాక్ ఆక్రమిత కాశ్మీరులో విస్తృతంగా గెరిల్లా శిక్షణ

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ వివరణ

న్యూఢిల్లీ, మే 18

కాశ్మీర్‌లో విధ్వంసక చర్యలు కొనసాగించడానికై పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలకు పెద్దపెట్టున గెరిల్లా యుద్ధరీతుల్లో శిక్షణ ఇస్తున్నదని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి జి.ఎం సాదిక్ తెలిపారు

శ్రీనగర్ నుండి నేడు ఇచ్చటికి వచ్చిన జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ పాకిస్తాన్ యొక్క ఈ చర్యలు కాస్త కొంచెం ఇప్పుడుకాక విరద్ధమన్నారు. పాకిస్తాన్ కార్యకలాపాలు గూఢచారి ప్రభుత్వం సోవియటు యూనియన్‌కు తెలుపాలన్నారు.

కాశ్మీర్ లోయలోకి పాకిస్తాన్ తిరిగి పెద్దపెటున తన ఏజెంట్లను పంపుతూ గత ఏడు బారిని మంచుకుండా కాశ్మీరు అధికారులు తగు జాగ్రత్తగా ఉన్నారని సోదాహరణలతో పాకిస్తాన్ కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ కలిగించుటకై పాకిస్తాను చిన్న ఇట్లలో తమ బారిన కాశ్మీర్‌లోకి పంపే ప్రయత్నం చేయవచ్చు శ్రీ సాదిక్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఆశియాలో మితిమీరిన అమెరికా జోక్యం

రక్షించేవారికీ-రక్షితునకూ మధ్యనున్న అనుమానత్వపు తొలగింపునకు రాక్ ఫెల్లర్ సూచనలు

న్యూయార్క్, మే 18

అమెరికా, వియత్నామ్ తదితర ప్రాంతాలలోపలె అతిగా జోక్యం కలిగించుకొంటున్నట్లు కనపడుతుండడం ఆశియా సోదరులు తమ పొందించుటకు అమెరికా సహాయముతో ఒక ప్రణాళికను రూపొందించాలని రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ అధ్యక్షులు జాన్ రాక్ ఫెల్లర్ సూచించారు.

దూరప్రాచ్య అమెరికా పారిశ్రామిక వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆశియా ప్రజల మీద అమెరికా వారి ప్రభావం అధికమయ్యేట్లు చూడటం అవసరమన్నారు.

వియత్నాంలో అమెరికావారు అధికంగా ఉండటం, అమెరికా ఫౌండేషన్ పై భారత పార్లమెంటులోనూ, పత్రికలలోనూ తీవ్ర విమర్శకు గురవటం చాలా నష్టకరమని రాక్ ఫెల్లర్ అన్నారు. అమెరికాతో రక్షణ సంధి చేసుకోవటంవల్ల అనవసరంగా శాంతి ఆశియాలో జరిగే పెద్ద యుద్ధములోకి తమను లాగుతారేమోనని ఆసియా భయపడుతున్నదన్నారు.

"మనం ఉండటముచేత ఆత్మరక్షణ వారికి సాధ్యమైంది; కాని ఇది వారికి ఆత్మగౌరవ రక్షణ సమస్యగా తయారైంది. తదితరగౌరవ రక్షకులకూ-రక్షించే వారికిమధ్య అనుమానత్వం ప్రబలింది.

ఈ లోపంవల్లనే పరస్పర అనుమానాలకు కారణమైంది ఈపరిస్థితే పరపాలన నుండి విముక్తినిపొంది తమజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటచూస్తున్న గర్వితులూ, చేతనులూ అయిన ప్రాచ్యజాతుల ప్రజలందరి అసంతృప్తి కలిగించింది.

ఈ అనుమానతలను తొలగించుటకు రాక్ ఫెల్లర్ మూడుసూచనలుచేశారు కారణపుడు నిర్వహిస్తున్న బాధ్యతలను అమెరికా, ఆశియావారికి అప్పగించాలన్నది ఈ తొలి మాత్ర పథకానికి ప్రాతిపదిక.

(1) ఆగ్నేయఆశియాలో మహాగ్ లోయ అభివృద్ధి భారత-పాకిస్తాన్లలో నీటిపారుదల అభివృద్ధి పథకం, వియత్నాంలో, లావోస్, కాంబోడియా నిజారణ పాకిస్తుపటి పటికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి అమెరికా నిర్వహించాలి

(2) ఆశియాదేశాలు ఒకదానితో నొకటి సహకరించేట్లు అమెరికా పోత్సహించాలి. దీనితోపాటు ఆ దేశాలకు అవసరమైన అర్థిక, సాంకేతిక సహాయాన్ని ఇవ్వాలి.

(3) వీలయినన్ని మార్గాలద్వారా ఈదేశాలకుసహాయాన్ని అందజేయాలి.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సమావేశం

హైదరాబాదు, మే 19

(సం- ప్రెస్-) ఏప్రిల్ 25వ తేదీ విజయవాడ సరోత్తమ భవనమందు శ్రీ డా ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి కార్యవర్గములో రాష్ట్ర స్థాయిలో జరుపుటకు అనేకనిర్ణయాలు చేయబడ్డాయి. శ్రీ మాగంటి బాపినీడు, శ్రీ తల్లా ప్రగడ ప్రభాకరరాయుడు, శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీ కుందారు చంద్రమౌళీశ్వరరావు శ్రీ కడిది శ్రీనివాసరావు, శ్రీ తల్లా ప్రగడ సరసింహశర్మ, శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ కె.వి. యస్- అప్పారావు, శ్రీ లోదాటి నారాయణరావుగారలు పై సమావేశములో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో నిర్మాణ కార్యకర్తల సమావేశం మహబూబ్‌నగర్‌లో ఈనెలలో జరుపవలెనని, ఖాదీ పేర నిర్మాణం కమిత్తమయి శిక్షణ శిబిరం నడుపవలెనని, తిరుపతిలో గాంధీతత్వ ప్రచార కేంద్రాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. విజయవాడలో గాంధీసర్వక నిర్మాణ కార్యకర్తలకొరకు ఇన్‌చార్జిగా శ్రీ వల్లాపు పరమభూషణ రావుగారిని నియమించారు.

గాంధీనిధి ప్రచురణలాభ తరపున ఆంధ్రదేశములో గాంధీ సిద్ధాంతాల పరిచయం చేయటకు నిర్ధరించిన పుస్తకాల ఆశ్రమాల చరిత్రను ప్రచురించవలెనని, గాంధీజీగురించి ఇప్పటి వరకు తెలుగులో వెలువడిన కవితలను, వ్యాసాలను సేకరించి, కొత్త వాటిని వ్రాయించి సంపుటాలుగా ప్రచురించవలెనని, గాంధీజీ గురించిన మాదికను తయారుచేయించవలెనని, అందుకు శ్రీ కొడాలి ఆంజనేయులు, మాగంటి బాపినీడు, శ్రీ దిగవల్లి వేంకట శివరావు గారల సహకారాన్ని కోరుటకు, శ్రీ తల్లా ప్రగడ ప్రభాకరాయుడు తెలుగులోకి అనువదించిన "శాంతిమార్గాలలో అహింస"అను గ్రంథం రెండవభాగం ప్రచురించవలెనని నిర్ణయించారు. పై సమావేశమప్పుడే శ్రీయు. ఎస్. రెడ్డి డా. మేల్కోటే డా. కె. యల్- గారు గారలు కూడా విజయవాడ వచ్చి గాంధీస్వీకత ఉద్యానవన కార్యక్రమములో పాల్గొన్నారని గాంధీనిధి కార్యదర్శి కోదాటి నారాయణరావు గారలు తెలియజేస్తున్నారు.

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి అమెరికా యురేనియం

కొత్త ఢిల్లీ, మే 18

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి ఎన్‌రిచ్‌డ్ యురేనియాన్ని 25 సంవత్సరాలకాలంసప్లయి చేయుటకు అమెరికా అంగీకరించింది. దీన్ని ఒప్పందము మీద భారత, అమెరికా ప్రతినిధులు సంతకాలు చేశారు

ఆశియాదేశాలకు ఎన్‌రిచ్‌డ్ యురేనియము ఇంత దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద సప్లయి చేయుటకు అమెరికా పూనుకోవడము ఇదే ప్రథమమని అమెరికా రాయబారి ఛార్లర్ బౌల్స్ అన్నారు తారాపూర్ అణుశక్తి కేంద్ర నిర్మాణము అమెరికా సహాయముతో జరుగుతున్న విషయాన్ని విశదపరిచారు.

షార్లెనేడ్ బి.ఇడ్.ట్రైనింగు కోర్సులో సీనియర్ ఉపాధ్యాయులకే స్థానమివ్వాలి

తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 18

అమీర్‌బాగ్‌లోని ప్రభుత్వ ట్రేనింగ్ కాలేజీలో సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రేనెడ్, షార్ట్ ట్రేనెడ్ ఉపాధ్యాయుల శిక్షణ నిమిత్తము షార్ట్‌నెడ్ బి ఇడి కోర్సును ప్రారంభించారు.

కాని ఇదే కళాశాలలో భాషా పండితులకు, పి. టి. ఇలకు యం టి. లకు కూడా షార్ట్‌నెడ్ బి ఇడి కోర్సులు చేర్చుకోవడమువల్ల సీట్ల కొరత ఏర్పడింది అవసరపు ఏర్పాట్లు జరగలేదు.

ఈ సంవత్సరము మొదట్లో సీనియారిటీ ఆధారముగా ఉపాధ్యాయ అభ్యర్థులను విద్యాశాఖ డైరెక్టరు ఎన్నుకొని ఈకోర్సుకు పంపించారు. కాని ఇప్పటికి 15 రోజులు గడిచినా కళాశాలలో వారిని చేర్చుకోలేదు

ఇప్పుడు కళాశాల ప్రిన్సిపాల్, గ్రేడ్‌లవారీగా సీనియారిటీ ఆధారం చేసుకొని అభ్యర్థులను పిల్చి ఎన్నుకొంటున్నారు ఎక్కువ వేతనాలవ్వ ఉపాధ్యాయులకు మాత్రము ప్రాముఖ్యమిచ్చి తక్కువ స్కేళ్ళు ఉన్నవారిని చేర్చుకోవడములేదు వారు విద్యాశాఖలో ఎన్నో ఏళ్ళనుండి పని చేస్తున్నా సర్వీసును పరిగణించకపోవడము న్యాయ సమ్మతము కాదు షార్ట్‌నెడ్ బి. ఇడి కోర్సు సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులకు ఉద్దేశించబడినందున వారికి మొదటి ప్రాముఖ్యము నివ్వాలని విన్నవిస్తున్నారు ఈ ఉపాధ్యాయులు కోరుతున్నారు

పెక్షన్‌లో జరుగుతున్న అవకతవకలను తొలగించడానికి ప్రభుత్వము పెటనే చర్యతీసుకొని పత్రము లో తెలంగాణ ప్రాంతము ఉపాధ్యాయుల తరపున శ్రీ ఎ డి రాంమోహన్ అనే ఉపాధ్యాయులు జూన్ మొదటి తేదీ నుండి శాసనసభ ఎదుట నిరాహారదీక్ష జరపడానికి నిశ్చయించుకున్నారు.

సాదిక్‌పై హత్యాప్రయత్న నేరానికి 5 గురి అరెస్టు

శ్రీనగర్, మే 18

కాశ్మీర్ ముఖ్యమంత్రిపై హత్యా ప్రయత్న నేరానికి పరిహేమ ముందిరి పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

పాకిస్తాని ఏజంట్ల కొరకు కాశ్మీర్ లోయలో గాలిస్తున్నారు

నగరంనుండి నూతనసమాచార జ్యోతి

హైదరాబాద్, మే 18

సాంఘిక, సాహిత్య పత్రికలకు ప్రాముఖ్యం ఇచ్చి ఉద్దేశముతో నగరమునుండి ఈనెలాఖరున శ్రీ టి. ఎ రామయ్య సంపాదకత్వములో "నూతన జ్యోతి" అనే నూతన పత్రిక వెలువడనున్నది.

రేపే సా॥ 2-30 కు విడుదల
బాబుమూవీస్: మంచిమనసులు
దర్శకత్వం: ఆదుర్తి
సంగీతం: కె. వి. మహాదేవన్
తా॥ బాలేశ్వరరావు సావిత్రి, జానకి, నాగభూషణం, శాంతి, సుమతి.
దీపక్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6-00, 9-30
—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:
రామకృష్ణ ఎస్. ఎ టి. వారి:
శ్రీకృష్ణ పాండవీయం
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్. టి. రామారావు
శీష్ మహల్ - అమీర్‌పేట
రోజూ 3 ఆటలు: 6-00, 9-30.
-యన్. ఎస్. ఎ. పి. రిలీజ్.

నేడే చూడండి: నేడే చూడండి:
ఆర్. కె. ఎఫ్. వారి
* వనసుందరి *
రీగల్ - సైదరాబాద్
రహత్ - ముషీరాబాద్
రోజూ 3 ఆటలు: 6-30, 9-30
—ఉషా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయచిత్ర పిక్చర్స్ వారి
నవరాత్రి
నిర్మాత: సి. సుబ్బారావు దర్శకుడు: కె. రామారావు
బసంత్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
ప్రతిరోజూ 3 ఆటలు. 3-30, 6-00, 9-30
వర్కింగ్ స్టిల్స్ - వరంగల్
పిక్చర్ పాలెస్ - విజయనగరం
-వరంగల్

విజయవంతమైన 6 వ సంయుక్త వారం

రేఖాఉమారమణి ఆర్ట్స్
సద్యస్సంభం
పాట్టబ్లీడరు
దర్శకత్వం: K. హేమాంబరధర రావు... నిర్మాత: B. పురుషోత్తం
ప్రభాత్ - హైదరాబాద్ రాజేశ్వరి - సికింద్రాబాద్
ప్రతిరోజూ 3 ఆటలు 3-30, 6-00, 9-30

అణ్వస్త్రపరీక్షలవలన అధికమవుతున్న రేడియో తాపం

జీవశాస్త్రవేత్త డా. స్వామినాథన్ ఆందోళన

న్యూఢిల్లీ, మే 18

(యు పి.యస్) రోజురోజుకు అధికమవుతున్న రైతాంగ ఆణువిద్యుదనపరిశోధనాలు, హైడ్రోజన్ బాంబు పరీక్షలు జరిపించిన మూలపుబేధాలు, పుట్టబోయే తరానికి కూడా కీడుచేస్తాయని, భారతవ్యవసాయ పరిశోధనా కేంద్రములో ప్రముఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంతర్జాతీయ జీవశాస్త్రవేత్త డా- స్వామినాథన్ యు. పి. యస్- విశేషరీతి ప్రసంగిస్తూ ఆందోళన వ్యక్తపరచినారు.

భూమిమీద జీవకోటి మనుగడకు ఆత్యల్పకాల రేడియో తాపం అవసరమని, రేడియో ధార్మికత అధికమవటంవలన ప్రాణికోటి జీవప్రగతిలో అపాయకరమైన మార్పులే సంభవిస్తాయని శ్రీ స్వామినాథన్ తెలిపారు-

చంచల్‌గూడ హత్య కేసులో నిందితులకు రెండేళ్ల చొప్పున శిక్ష

హైదరాబాద్, మే 18

చంచల్ గూడలో గత సంవత్సరం సెప్టెంబరు 5 వ తేదీన సయ్యద్ అలీ అనేవ్యక్తిని పొడిచినందుకు అబ్బాస్ నిసార్ ఖాన్, ఖురేషీ హుసేన్ అనే నలుగురికి అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ బి శ్రీనివాసరావు నిన్న తలా 2 సంవత్సరాల చొప్పున కఠిన కారాగార శిక్ష విధించారు.

అయితే తమపలుగురిని హత్యాప్రయత్నమునే నేరం క్రింద మాత్రం దోషులుగా ప్రకటించలేదు.

సూనెకోసం అన్వేషణ

న్యూఢిల్లీ, మే 18

అభివృద్ధిరాబోతున్న పారిశ్రామిక రంగానికి అత్యవసరమయిన సూనెను అన్వేషించడానికై ప్రభుత్వం ఇటీవల దేశంలో సరేక్షకార్యకలాపాల్ని ఉద్ధృతముగా కొనసాగిస్తున్నది. మధ్యప్రదేశులో, రాజస్థాన్‌లో, భారత నేపాల్ సరిహద్దుల్లో అంటి పెట్టుకొని ఉన్న తీరాల్లో ప్రాంతంలో సూనె ధూళుకు విశిష్టవరలో జరిపిన పరిశీలనలు వెల్లడించిన కారణంగా నేపాల్ ప్రభుత్వ సహకారముతో బీహార్‌లోని పరిశోధనకు పూనుకోవటానికి యత్నం జరుగుతున్నది

ధన్‌బాద్‌లో గని ప్రమాదం: 8 మంది మరణం, 6 గురికి గాయాలు

ధన్‌బాద్, మే 18

బొగ్గుగనికూలి నిన్న ఎనిమిదిమంది మరణించారు, ఐదుగురికి గాయాలు తగిలాయి, వీరిలో ఒకరు తీవ్రముగా గాయపడినారు;

నిందితులలో మియా ఖాన్ అనే వ్యక్తి ప్రమాదం వారిలో ఉన్నాడు

పాసిక్యూషన్ కథనం ప్రకారం సయ్యద్ అలీ, మియా ఖాన్, నిసార్, ఖాన్‌లు హోటలు నుండి బయటికి వచ్చిన తరువాత నిందితులు మూకగా ఉన్నదిగా కత్తులు మొదలయిన వాటితో దాడి చేశారని, ఫలితంగా అస్వస్థతతో ఉత్పన్నమైన రక్తస్రావ దరి తెలుస్తున్నది.

పెట్రోల్ పైప్ సేషన్ తరుపున ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్ ఎస్ నాయుడు పబ్లిక్ ఇన్‌స్పెక్టర్ పోతరాజు ఈకేసును దర్యాప్తు చేశారు.

బహిరంగ ప్రకటన

